# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట


## ప్రజల హక్కుల కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాటం:కలెక్టర్



కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులు అర్పిస్తున్న జిల్లా కలెక్టర్

**గద్వాల, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** ఆచార్యకొండా లక్ష్మణ్ బాపూజీ మూడు తరాల ఉద్యమశీలిని ప్రదర్శిస్తూ, తెలంగాణ ప్రజల హక్కుల కోసం జీవితాంతం కృషి చేశారని, ఆయన చూపించిన మార్గం ఇప్పటికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి ఆవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ ఉద్యమశీలి, స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికోసం బాపూజీ చేసిన ఎనలేని సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి, సాయుధపోరాటం నుంచి రాజకీయ పోరాటం వరకు తన త్యాగస్ఫూర్తిని చాటారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆయన చూపిన పట్టుదల, విశ్వాసం, తపన తెలంగాణ ప్రజలకు ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ సాధనే లక్ష్యంగా సమాజంలోని ప్రతి వర్గానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని, ఆయన చూపిన మార్గం, విలువలు అందరికీ స్ఫూర్తిదాయకం కావాలని అన్నారు. ఆయన సేవలు తరతరాలకు మార్గదర్శకంగా ఉంటాయని, ఆయన ఆశయాలు అనుసరిస్తూ జిల్లా అభివృద్ధి కోసం అందరు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగారావు, ఏఓ వీర భద్రప్ప, జెడ్పిసిఈఓ కాంతమ్మ, ఇంచార్జి బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేశ్ బాబు, ఎస్‌సి సంక్షేమ శాఖ అధికారి సరోజమ్మ, జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.

## త్యాగానికి నిలువెత్తు నిదర్శనం..

**బడుగు, బలహీన వర్గాల స్ఫూర్తి ప్రధాత**

**కొండా లక్ష్మణ్ బాపూజీ: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**



బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** బడులు, బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత ప్రజాస్వామిక వాది మానవతావాది ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలోని పద్మావతి కాలనీ గ్రీన్‌బెల్టులో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజమైన త్యాగానికి ఆయన నిలువెత్తు నిదర్శనం కొండా లక్ష్మణ్ బాపూజీ అని, 1952లో జరిగిన ముల్కి ఉద్యమంలో ఆయన కీలకపాత్ర పోషించారని అన్నారు. 1959లో మంత్రి పదవిని త్యాగం చేశారని, అనంతరం తెలంగాణ సిద్ధించే వరకు ఎలాంటి అధికారిక పదవులు తీసుకోనని ఆయన నిర్ణయించుకున్నారని, 99 సంవత్సరాల వయస్సులో సైతం తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసిన ఘనత వారిదని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమం సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీతో తనకు గల అనుబంధాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. వారి జీవితం తెలంగాణ రాష్ట్రం కోసం అర్పించారని, ఏమిచ్చిని, వారి రుణం తీర్చుకోలేమని పవిత్రమైన, స్వార్థరహితమైన వారి అసమాన పోరాటశైలి గొప్పదని అన్నారు. రాజకీయాల్లో మాకు స్ఫూర్తినిచ్చిన కొంతమంది రాజకీయ నాయకులలో వీరు ముఖ్యులని ఆయన చెప్పారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా బిసి సంక్షేమ సంఘం అధికారి ఇందిర, మున్సిపల్ వైస్ ఛైర్మన్ షబ్బీర్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ పెద్ద విజయ్‌కుమార్, కౌన్సిలర్లు తిరుమల వెంకటేష్ పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూ 109వ జయంతి

**వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్27 ప్రభాతవార్త :** కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధన కోసం తెలంగాణలోని ప్రతి పౌరుడు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూ 109వ జయంతి వేడుకలను శుక్రవారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయం సముదాయం ఆవరణలో జిల్లా బి.సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, పద్మశాలి సంఘం నాయకులు కొండా లక్ష్మణ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



కొండా లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాధన కొరకు పోరాటం చేసిన మహనీయులను తెలంగాణ సమాజం ఎల్లప్పుడూ స్మరించుకుంటూ, వారు చూపిన అడుగుజాడలో నడుస్తుంది అన్నారు. మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వ పరంగా నిర్వహిస్తుందని తెలిపారు. మహనీయుల ఆశయ సాధన కొరకు రాబోయే రోజుల్లో మరింత కృషి చేస్తామని ఇందులో ప్రజలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న పద్మశాలి సంఘం చైర్మన్ సతీష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తొలి, మలి విడత ఉద్యమంలో కొండా లక్ష్మణ్ నిస్వార్ధంగా పోరాటం చేశారన్నారు. తెలంగాణ ఉద్యమం కొరకు తన స్వంత ఇంటిని కార్యకర్తల సమావేశం కొరకు కేటాయించిన నిశ్వార్ధపరుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, బి.సి సంక్షేమ శాఖాధికారి బి. సుబ్బారెడ్డి, జిల్లా అధికారులు, బి.సి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగేందర్, కోళ్ల వెంకటేష్, యం దేవన్న నాయుడు, పద్మశాలి సంఘం నాయకులు సతీష్ యాదవ్, జే వెంకట్రాములు, శ్రీనివాసులు, సత్యనారాయణ, రాములు , బాలస్వామి, శ్రీనివాసులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం రేపటి తరానికి ఆదర్శప్రాయం...

**- ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలి : నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** స్వాతంత్ర్య పోరాటంలో నిజాం వ్యతిరేక ఉద్యమంలో ప్రత్యేక తెలంగాణ సాధన కోసం పోరాడిన తొలితరం నాయకుల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ ఒకరని, తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన మహనీయుడని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా నాగర్‌కర్నూల్ సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సముదాయ ఆవరణలో 109వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.



కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కలెక్టం

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామిక వాదిగా, పీడిత ప్రజల పక్షపాతిగా, ఉద్యమకారుడిగా, నిబద్దత కలిగిన గొప్ప రాజకీయ నాయకుడిగా ఆయన జీవితం రేపటి తరానికి ఆదర్శప్రాయమన్నారు. తొలి తరం ఉద్యమ నాయకులు తెలంగాణ ఉద్యమంతో పాటు అనేక ఉద్యమాల్లో క్రియాశీలకంగా నిలిచిన బాపూజీ బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే పరమావధిగా తన జీవిత కాలం అంతా ప్రజల కోసమే పరితపించారని పలువురు అధికారులు, పద్మశాలి సంఘం నాయకులు కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి ఉత్సవాలను నిర్వహిస్తుందని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ కల్పన, జిల్లా వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ అధికారి –మిగతా4లో..

## పర్యాటకానికి..
# పూర్వ వైభవం..!

**ఉమ్మడి పాలమూరులో**

**అనేక దర్శనీయ పర్యాటక ప్రాంతాలు**

**ప్రపంచ పర్యాటక దినోత్సవంలో**

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లాలోని పర్యాటక ప్రదేశాలకు పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అనేక దర్శనీయ స్థలాలు, పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, ప్రత్యేకించి నల్లమల అటవీ ప్రాంతం, జూరాల ప్రాజెక్టు, పిల్లలమర్రి, సోమశిల, కోయిల్‌సాగర్, సరళసాగర్, జోగులాంబ శక్తిపీఠం, కురుమూర్తి, మన్యంకొండ వంటి అనేక ప్రసిద్ధ దేవాలయాలు, సందర్శించే స్థలాలు ఉన్నాయని తెలిపారు. అలాగే సంస్థానాధీశులు కట్టించిన అనేక కోటలు జిల్లాలో ఉన్నాయని తెలిపారు. మహబూబ్‌నగర్ పట్టణం చుట్టు



ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు

సుమారు 20 వేలకు ఎకరాలకు పైగా అటవీ ప్రాంతం ఉందని, ఎకోటరిజాన్ని, ట్రెక్కింగ్‌ను అభివృద్ధి చేసేందుకు పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని, వీటిని అభివృద్ధి చేయడం ద్వారా వేలాదిమంది పర్యాటకులు జిల్లాకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా హైదరాబాద్‌కు దగ్గరగా ఉండడం, టూరిజానికి మంచి అవకాశాలు ఉన్నాయని, అయితే గత పాలకులు టూరిజం ప్రాంతాలలో సౌకర్యాలు కల్పించకపోవడం వల్ల పెద్దగా ప్రాచుర్యంలోకి రాలేదని, రాబోయే నాలుగేళ్లలో పర్యాటక ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించి వేలమంది టూరిస్టర్లను ఆకర్షించే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. స్థానిక ప్రజలకు టూరిజంపై



విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

అవగాహన పెంపొందించేలా చూడాలని, పర్యాటక ప్రదేశాలలో స్వచ్ఛత, పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించాలని, పర్యాటక ప్రాంతాలు స్వచ్ఛంగా, పరిశుభ్రంగా ఉంటేనే ఎక్కువ మంది వస్తారని తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి సర్క్యూట్ ఏర్పాటు చేసి ఇంటిగ్రేటెడ్ ప్రణాళికను రూపొందించే పనిలో ఉన్నట్లు ఆయన వెల్లడించారు. రాబోయే రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి టూరిజం కొత్త ప్రాజెక్టు తీసుకువచ్చేందుకు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి సైతం ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రి అయినందున ఎక్కువ ప్రాజెక్టులు వస్తాయని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు మాట్లాడారు. జిల్లా పర్యాటకశాఖ ఇంఛార్జి అధికారి యు. వెంకటేశ్వర్లు సమావేశానికి అధ్యక్షత వహించారు. మహబూబ్‌నగర్ మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ విజయ్‌కుమార్, జిల్లా విద్యాశాఖ తరపున సీఎంఓ బాలుయాదవ్ పాల్గొన్నారు. టిఎస్‌ఎస్‌ఎస్ సాంస్కృతిక కళాకారులు మహబూబ్‌నగర్ పర్యాటకంపై ప్రదర్శనలు ఇచ్చారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ముఖ్య అతిథులు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. అంతకు ముందు శాసనసభ్యులు, అదనపు కలెక్టర్లు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

## దసరా లోపు రూ.2లక్షల రుణమాఫీ..

- **ప్రతి గ్రామానికి బీటీ రహదారుల నిర్మాణం**
- **పంచాయతీ ఎన్నికల్లో కార్యకర్తలకు నాయకులు అండగా నిలువాలి**
- **ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**వంగూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రూ.2లక్షల రుణమాఫీ వాగ్దానాన్ని దసరా లోపే పూర్తి చేసి రైతులకు అండగా నిలుస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రైతు సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించనున్నారని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం వంగూరు మండల పరిధిలోని వైవీ ఫంక్షన్‌హాల్‌లో మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హజరయ్యారు. సమావేశంలో పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు పంచాయతీ కార్యదర్శులు అంకిత భావంతో పనిచేసి పారిశుధ్యం, తాగునీటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు సైతం కార్యకర్తల గెలుపు కోసం ముందుండాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వంత మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని కానుకగా ఇవ్వాలని ఆయన సూచించారు. వంగూరు మండలాన్ని రాష్ట్రంలోనే మోడల్ మండలంగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పర్చుకునేందుకు ముందుకు సాగాలని ఆయన



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

సూచించారు. వంగూరు మండలంలో బీటీ రోడ్లు లేని గ్రామం ఉండకూడదని, అన్ని గ్రామాలకు బీటీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపించామని, త్వరలోనే పనులు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నామని ఆయన పేర్కొన్నారు. అక్టోబర్ 2 నుంచి కొత్త రేషన్ కార్డులను జారీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని, అదే విధంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసేందుకు గ్రామాల్లో ఉన్న కార్యకర్తలు, నిజమైన అర్హుదారులను ఎంపిక చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించినట్లు ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల గెలుపు కోసం గ్రామాల్లో కృషి చేసిన కార్యకర్తలకే లబ్దిదారుల ఎంపికను అప్పగించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి సంక్షేమ పథకం అమలుకు కార్యకర్తలు సిద్ధం కావాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ప్రభుత్వ బలోపేతం 2 కళ్లలాంటివని, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు గాంధీభవన్‌లో సైతం మంత్రులు సామాన్య ప్రజలు తీసుకొచ్చిన ధరఖాస్తులను తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తెగిపోయిన కేఎల్‌ఐ కాల్వలను వారంలోగా మరమ్మత్తులు చేయించి రైతులకు వ్యవసాయ సాగుకు సాగునీటిని అందించేందుకు అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. డిండి బ్యాక్ వాటర్ నుంచి లిఫ్ట్‌ను ఏర్పాటు చేసి వ్యవసాయానికి సాగునీటిని అందించేందుకు ఏర్పాట్లను చేయనున్నట్లు ఆయన తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి విద్యా, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి మారుమూల గ్రామాల్లో సైతం నాణ్యమైన విద్య, వైద్యాన్ని అందించేందుకు కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తిప్పారెడ్డిపల్లి గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న పాఠశాల నిర్మాణానికి రూ.60లక్షలను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి, ప్రచార కమిటీ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు మల్లయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, అల్వాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమేష్‌గౌడ్, నాయకులు రాజశేకర్‌రెడ్డి, క్యామ మల్లయ్య, యాదగిరిరావు, హరీష్‌రెడ్డి, నారాయణరెడ్డి, సతీష్‌రెడ్డి, శంకర్, వెంకట్‌రెడ్డి, చంద్రశేఖర్, శంకర్, జంగయ్య, మధుకర్, షరీఫ్‌ఖాన్‌తో పాటు పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

## కోయిల్‌సాగర్ ప్రాజెక్టు ఐదు షెట్టర్లు ఎత్తివేత



**జిల్లాలోని భారీ నీటి పారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్ 5 షెట్టర్లను శుక్రవారం ఎత్తి నీటిని దిగువకు వదిలారు. గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో ప్రాజెక్టులోకి నీరు వచ్చి చేరుతుంది. దీంతో ముందు జాగ్రత్త చర్యగా అధికారులు ప్రాజెక్టు షెట్టర్లను తెరిచి నీటిని దిగువకు వదిలారు. ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం రూ. 32.5ఫీట్లు ఉండగా శుక్రవారం సాయంత్రం నాటికి రూ. 32.3 ఫీట్లకు చేరింది.**

***దేవరకద్ర, సెప్టెంబరు 27 ప్రభాతవార్త***

## ధరణి ఆపరేటర్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలి..

**తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చిన ధరణి ఆపరేటర్లు**

**ఇటిక్యాల సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** మండల కేంద్రాలలో తాహసిల్దార్ కార్యాలయంలో భూముల రిజిస్ట్రేషన్‌లో ధరణి ప్రాజెక్టులో కంప్యూటర్ ఆపరేటర్లుగా పనిచేసునతన్న పెండింగులో ఉన్న 7 నెలల జీతాలను ప్రభుత్వం చెల్లించి ఆదుకోవాలని ధరణి కంప్యూటర్ ఆపరేటర్లు రాఘవేందర్, ప్రవీణ్‌కుమార్, జిల్లాలోని 12 మండలాల తాహసిల్దార్ కార్యాలయంలో ధరణి ప్రాజెక్టులో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ వ్యాప్తంగా తరుణ్ ప్రాజెక్టులో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు పెండింగ్ లో ఉన్న జీతాలు చెల్లించాలని థర్డ్ పార్టీ ఏజెన్సీని రద్దు చేసి ప్రభుత్వ ఖజానా నుండి జీతాలు చెల్లించాలని సంబంధిత తాహసిల్దార్లకు వినతిపత్రాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. శుక్రవారం ఇటిక్యాల తాహసిల్దార్ నరేందర్‌కు కంప్యూటర్ ఆపరేటర్ రాఘవేందర్ వినతిపత్రం ఇచ్చారు. వినతిపత్రంలో వారు వివరిస్తూ ఖజానా నుండి ఒక్కో ఆపరేటర్‌కు నెలకు 29 వేల 500 చెల్లిస్తుండగా కానీ థర్డ్ పార్టీ ఏజెన్సీ మాత్రం మాకు 12 వేల 31 రూపాయలు మాత్రమే నెలకు మా అకౌంట్లో జమ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. థర్డ్ పార్టీ ఏజెన్సీని రద్దు చేసి మాకు ప్రభుత్వ ఖజానా ద్వారా నెలవారి వేతనాలు చెల్లించి న్యాయం చేయాలని కోరారు. అంతేకాక గత 6 సంవత్సరాలుగా ప్రతి నెల సక్రమంగా వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2018 నుండి ధరణి ప్రాజెక్టులో వ్యవసాయ భూములను రిజిస్ట్రేషన్ చేసేందుకు గాను థర్డ్ పార్టీ ఏజేన్సీ కింద కంప్యూటర్ అపరేటర్లను నియమించిందని రాష్ట్రంలో 671 మంది పనిచేస్తున్నారని పిఆర్సి ప్రకారం జీవో నెంబర్ 63 ప్రకారం 31 వేలు 40 రూపాయలు వేతనాలు ప్రభుత్వం చెల్లించి ప్రభుత్వం మాకు న్యాయం చేయాలని జిల్లాలోని కంప్యూటర్ ఆపరేటర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## సోమశిల, నిర్మల్‌కు జాతీయ పర్యాటక అవార్డులు

**- స్పిరిచ్యువల్-వెల్నెస్ కేటగిరీలో సోమశిలకు అవార్డు...**

**- క్రాఫ్ట్స్ కేటగిరిలో నిర్మల్‌కు అవార్డు**

**- హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపిన మంత్రి జూపల్లి కృష్ణారావు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** తెలంగాణలోని రెండు పర్యాటక గ్రామాలకు జాతీయ ఉత్తమ గ్రామీణ పర్యాటక కేంద్రాలుగా అవార్డులు దక్కాయి. 2024 సంవత్సరానికి గాను కేంద్ర పర్యాటక శాఖ 8 కేటగిరిల్లో నిర్వహించిన పోటీల్లో స్పిరిచ్యువల్–వెల్నేస్ కేటగిరిలో నాగర్‌కర్నూల్ జిల్లా సోమశిల, క్రాఫ్ట్స్ కేటగిరిలో నిర్మల్‌ను ఎంపిక చేశారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన ఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో భారత ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్కడ్‌లో ముఖ్య అతిథిగా నిర్వహించిన అవార్డులో ప్రధానోత్సవం నిర్వహించారు.



నిర్మల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మెద్, నిర్మల్ టాయ్స్, ఆర్ట్స్ సొసైటీ అధ్యక్షులు ఎస్.పెంటయ్య, సోమశిల జిల్లా పర్యాటక శాఖ అధికారి టి.నర్సింహ్మా ఈ అవార్డులను అందుకున్నారు. సోమశిల, నిర్మల్‌కు జాతీయ ఉత్తమ గ్రామీణ పర్యాటక కేంద్రాలుగా అవార్డులు దక్కడంపై పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన నిర్మల్ కొయ్య బొమ్మలకు, పెయింటింగ్స్‌కు తన స్వంత నియోజకవర్గమైన కొల్లాపూర్‌లోని సోమశిలకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా నిర్మల్ వాసులకు, సోమశిల గ్రామస్తులకు, కళాకారులకు, పర్యాటక శాఖ అధికారులు, సిబ్బందికి మంత్రి జూపల్లి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో టూరిస్ట్ డెస్టినేషన్‌గా తెలంగాణ పర్యాటక రంగాన్ని తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా తెలిపారు. రానున్న రోజుల్లో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తామని వెల్లడించారు. తెలంగాణ కళలకు అనేక ప్రోత్సాహకాలు ఇస్తున్నామని, కళాకారుల నైపుణ్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అడుగు జాడల్లో నడవాలి



కొండాలక్ష్మణ్ బాపూజీకి నివాళులు అర్పించిన మాజీ చైర్మన్ రమాదేవి, మధుసూదన్ బాబు, పులిపాటి వెంకటేశ్‌లు



పీహెచ్‌సీలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైద్యాధికారులు,సిబ్బంది



కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**గద్వాల, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** కొండా లక్ష్మణ్ బాపూజీ అడుగుజాడల్లో యువతి, యువకులు నడుచుకోవాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు పులిపాటి వెంకటేశ్ అన్నారు. బాపూజీ 109వ జయంతి వేడుకలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా ఏర్పాటు చేసిన తెలంగాణ జాతిపిత స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు, పులిపాటి వెంకటేశ్ కార్యవర్గ సభ్యులు, పట్టణ పద్మశాలి సేవా సంఘం, అధ్యక్షుడు నామాల శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సంతోష్, బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, పద్మశాలి కుల బంధువులు, బాపూజీ, అభిమానులు మిఠాయిలను స్వీకరిస్తూ, తెలంగాణ గాంధీజీ జయంతి జోహార్లు అర్పించారు. అదే విధంగా గద్వాల జిల్లా కేంద్రంలోని ఈదమ్మ దేవాలయం దగ్గర ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద జిల్లా పద్మశాలి సేవా సంఘం, పట్టణ పద్మశాలి సేవా సంఘం వారి సంయుక్త ఆధ్వరనయంలో బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రముఖ న్యాయవాది మధుసూదన్ బాబు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తన మంత్రి పదవికి రాజీనామా చేసి తొలి బీజం వేసిన మహనీయులున్నారు. మలి దశ ఉద్యమానికి రాజధాని హైదరాబాద్ నగరంలో నిలువ నీడ లేని సమయంలో మద్దతుగా నిలిచి తన స్వంత ఇంటిని ఉద్యమ కార్యాలయంలో కొరకు దారాదత్తం చేసి తెలంగాణ కృషివలుడు అన్నారు. తెలంగాణ జాతిపిత పేరిట పాఠ్యపుస్తకాలలో పొందుపరుచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వంనకు కొరుకుంటూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కౌన్సిలర్ ఇసాక్, పాల్గొని బాపూజీ కి పుష్పాలు వేసి నివాళులర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద ఉదయం నుండి రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు నాయకులు, ఘన నివాళులు అర్పించారు.

**భూత్పూర్ పీహెచ్‌సీలో ఘనంగా కొండా జయంతి వేడుకలు..**

**భూత్పూర్,సెప్టెంబర్ 27,ప్రభాతవార్త :** స్వాతంత్ర్య సమరయోధుడు,తెలంగాణ ఉధ్యమంలో ప్రధాన భూమికను పోషించి, తెలంగాణ కోసం ఆహర్నిశలు శ్రమించిన మహనేత కొండా లక్ష్మణ్‌బాపూజీ 110వ జయంతి సందర్భంగా శుక్రవారం భూత్పూర్ పీహెచ్‌సీలో ఘనంగా నిర్వహించారు.కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఎంఓ డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్,సీహెచ్ఓ అయూబ్‌ఖాన్,సూపర్‌వైజర్స్ సుధాకర్,భాగ్యలక్ష్మి,హెల్త్ అసిస్టెంట్స్ శ్రీనివాస్,లలిత,వెంకట్‌నర్సమ్మ, కృపావతి,రోజాలక్ష్మి, సునీత,స్టాఫ్ నర్స్ స్వాతి,ల్యాబ్‌టెక్నీషియన్ వెంకటేష్ ఇతర ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



అమరచింత మున్సిపల్ కార్యాలయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాడిన ఆశాజ్యోతి జిల్లా ఎస్పీ కొండా లక్ష్మణ్ బాపూజీ**

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ నరసింహ, డిపిఓ సూపరింటెండెంట్ శంకర్‌లాల్, ఆర్ఎస్సైలు శివశంకర్, రాములు, డిపిఓ, డిసిఆర్‌బి సిబ్బంది, ఆర్ముడు రిజర్వు పోలీసులు పాల్గొన్నారు.

**కొండా లక్ష్మణ్ బాపూజీ కి నివాళులు**

**ఇటిక్యాల సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా శుక్రవారం రెవెన్యూ కార్యాలయంలో తాహసిల్దార్ నరేందర్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల హక్కుల కోసం జీవితాంతం కృషి చేశారని తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని ఆయన సేవలు తరతరాలకు మార్గదర్శకంగా ఉంటాయని ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరూ నెరవేర్చేలా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐబీమ్‌సేన్ రావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు**

**అమరచింత సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :** స్వతంత్ర సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు శుక్రవారం అమరచింత మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మంగమ్మ నాగభూషణం, మున్సిపల్ వైస్ చైర్మన్ జిఎస్ గోపి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ జిఎస్ గోపి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్, ఐదోవార్డ్ కౌన్సిలర్ బిఎస్ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం:యంఈఓ

**మక్తల్ టౌన్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** మండల నూతన విద్యాధికారిగా అనిల్‌గౌడ్ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెద్ద సంఘమైన పిఆర్‌టియు టిఎస్ మక్తల్ మండల శాఖ పక్షాన మండల అధ్యక్షులు జి.ఎల్లప్ప, జిల్లా అధ్యక్షులు యాదగిరి జనార్ధన రెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు మాలి పటేల్ శ్రీనివాస రెడ్డి, మండల కార్యవర్గం, ప్రాథమిక సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి అనిల్‌గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, మీ అందరి సహకారంతో మండలంలో విద్యా ప్రమాణాలు మెరుపరచటానికి కలిసి పని చేద్దామని, ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు కృషి చేయాలని,ప్రతి ఉపాధ్యాయుడు విషయంలో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు గోపాల్‌రెడ్డి, కె. శ్రీనివాసులు, ఆర్.కె. అశోక్, డి. వెంకటేష్, రామ్‌కిరణ్, వివేకానందగౌడ్, బాలరాజు, విదుర్‌కుమార్, మారుతి, రుక్మర్, మహిళా సంఘ బాధ్యులు తిరుమల, శ్వేత తదితరులు పాల్గొన్నారు.




పదవి బాధ్యతలు స్వీకించిన మండల విద్యాధికారి

## స్వచ్ఛ స్వేచ్ఛయే గాంధీ ఆశయం..!!

**స్వచ్ఛతా హీ సేవలో మున్సిపల్ కమిషనర్ సురేందర్‌రెడ్డి**

**భూత్పూర్,సెప్టెంబర్ 27,ప్రభాతవార్త :** సత్యం,అహింసతో పాటు స్వచ్ఛ,స్వేచ్ఛనే కోరుకున్నాం ని,అదే ఆ మహాద్ముడి ఆశయమని భూత్పూర్ మున్సిపల్ కమిషనర్ సురేందర్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛతా హీ సేవ పక్షోత్స వాల్లో భాగంగా శుక్రవారం మున్సిపల్ సిబ్బంధితో కలిసి కమిషన ర్,మేనేజర్ శంకర్ నాయక్‌లు కలిసి పట్టణంలోని ఊరచెర్వు వల్ల పేరుకుపోయిన చెత్తాచెదారాల ను తొలగింపజేసిన అనంతరం ఆర్పీ మహిళలతో చెర్వు కట్టపై రంగుల రంగుల రంగవల్లులతో స్వచ్ఛ భారత్ నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రం గా ఉంచితేనే మనిషి ఆరోగ్యంగా ఉంటాడని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛ సర్వేచ్చన్ ఇంచార్జీ శివప్రసాద తోపాటు సువర్ణ,ధనలక్ష్మి, విజయలక్ష్మి,శోభ,వసంత,సరస్వతి, అనురాధ,కల్పన, అమృత, జరీనా,బాలస్వామితో ఇతర మున్సిపల్ సిబ్బంధి పాల్గొన్నారు.




స్వచ్ఛతా హీ సేవలో పాల్గొన్న కమిషనర్ సురేందర్‌రెడ్డి

## గద్వాలలో బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్

**గద్వాల, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలోని భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవాపక్షం కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామ చంద్ర రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామ చంద్ర రెడ్డి బిజెపి నాయకులు పాత బస్టాండు దగ్గర ఉన్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చీపురు పట్టి రోడ్లను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి బలిగేర శివారెడ్డి, జిల్లా మహిళ మోర్చ అధ్యక్షురాలు క్రిష్ణవేణి, కౌన్సిలర్లు కుమ్మరి శ్రీనివాసులు, రజక జయశ్రీ, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవాదాస్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మాలిమ్ ఇసాక్, అసెంబ్లీ కో కన్వీనర్ శ్యామ్ రావు, ఓబీసీ నాయకులు అనిల్, డబ్బిలేటి నరసింహ, ఓంకార్, మండల అధ్యక్షుడు బాలేశ్వర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు గాంజా సాయి, గీతరెడ్డి, తిమ్మన్న, తదితరులు ఉన్నారు.



పాఠశాలలో క్లీన్, గ్రీన్ చేస్తున్న బిజెపి నాయకులు

## వాసవీక్లబ్ ద్వారా సీడ్ బాల్స్ తయారీ

**కల్వకుర్తి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశాల మేరకు కోటి సీడ్ బాల్స్ కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి వాసవీక్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు సీడ్ బాల్స్ అవశ్యకత తెలుపుతూ నో వాయిస్ స్కూల్ వారి సహకారంతో 10వేల సీడ్ బాల్స్‌ను తయారు చేయించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి మొక్కల పెరుగుదలకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ కల్వ హరికృష్ణ, రీజియన్ చైర్మన్ జూలూరి సత్యనారాయణ, జోన్ చైర్మన్ కూన సంతోష్, వాసవీక్లబ్ ప్రెసిడెంట్ చిదిరే శ్రీనివాసులు, జనరల్ సెక్రటరి కల్వ ఆంజనేయులు, కోశాధికారి దుగ్గి అశోక్, స్కూల్ యాజమాన్యం బృంగి వివేకానంద, పావని, దేవీ, స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సీడ్ బాల్స్‌ను పరిశీలిస్తున్న వాసవీక్లబ్ సభ్యులు

## ఆత్మకూర్ మున్సిపల్ కార్మికులకు ఘనంగా సన్మానం

**ఆత్మకూరు సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :** స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ కార్యలయ ఆవరణలో మున్సిపల్ కార్మికులకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చైర్మన్ గాయత్రీ రవికుమార్ యాదవ్ మున్సిపల్ కమిషనర్ నాగరాజు తదితరులు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆత్మకూర్ నినాదమే ప్రధానంగా ఎంచుకొని ఆత్మకూరు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నటువంటి మున్సిపల్ కార్మికులకు సన్మానం చేయడం గౌరవంగా భావిస్తున్నామని వారు పేర్కొన్నారు. గడచిన ఐదు సంవత్సరాలుగా ఆత్మకూరు పట్టణ పరిశుభ్రత కోసం విశేష సేవలు అందిచేందుకుగాను మున్సిపల్ కార్మికులను వారు ప్రత్యేకంగా అభినందించారు. మున్సిపల్ కార్మికులు లేనిదే ఏ పని జరగదని విషయాన్ని గుర్తుంచుకొని ఆత్మకూర్ పట్టణ ప్రజలు కార్మికులకు తమ సంపూర్ణ సహకారాలు అందించి స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆత్మకూర్ కార్యక్రమానికి పాటుపడాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి కౌన్సిలర్లు రామకృష్ణ ,చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



కార్మికులను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్,కమిషనర్

## మహిళా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం:ఎమ్మెల్యే

**కోయిల్‌కొండ,సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వ మహిళా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలో ఉన్న వీరభద్రస్వామి దేవా లయం ప్రాంగణంలో ప్రభుత్వం నుంచి మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం మండలంలో విధులు నిర్వహిస్తున్న అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తహసిల్దార్ రాజగణేష్, ఎంపిడిఓ కాళప్ప, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై.విద్యాసాగర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపిటిసి యాదవ్‌కుమార్, సత్యపాల్‌రెడ్డి, రామునాయక్, సంపత్‌కుమార్, రవినాయక్, జగన్‌గౌడ్, గౌస్, పి.శేఖర్, రామస్వామి, నాగరాజు, నరసింహారెడ్డి, శివారెడ్డి, కొండారెడ్డి, నాగరాజ్, నరసింహారెడ్డి, యాదయ్య, ఆశిరెడ్డి, రవియాదవ్, నరేష్‌గౌడ్, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



## మామిళ్లపల్లి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న న్యాయమూర్తి

**ఉప్పునుంతల, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** లక్ష్మీనరసింహస్వామిని నాగర్‌కర్నూల్ జిల్లా ప్రిన్సిపల్,జూనియర్ సివిల్ జడ్జి మౌనిక, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ సబిత స్వామివారిని దర్శిం చుకున్నారు. శుక్రవారం మామిళ్ళపల్లి సమీప గ్రామాల్లో న్యాయ అవగాహన సదస్సుకోసం విచ్చేసిన వారు ఈ ప్రాంతంలో నెలకొన్న స్వామివారి విశిష్టతను తెలుసుకుని ఆలయ సందర్శనకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు వారికి ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఈఓ నరసింహులు ఆధ్వర్యంలో వారికి లక్ష్మీనరసింహస్వామి చరిత్ర పుస్తకాన్ని బహూకరించారు. వారివెంట వచ్చిన న్యాయవాదులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఆలయచరిత్రను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు మధుసూదన్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, శ్యాంప్రసాద్‌రావు, రామ్‌చందర్, కేశవరెడ్డి, రాజు, దేవస్థాన ఈఓ నరసింహులు, ఉప్పరిపల్లి మాజీ సర్పంచ్ అనంత ఇంద్రసేనారెడ్డి, ఆలయ కమిటి చైర్మన్ రాజల్‌రావు, బాల్‌రావు, మోహన్‌గౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, ఆలయ కమిటి కార్యకర్త సభ్యులు పాల్గొన్నారు.



మామిళ్ళపల్లి ఆలయాన్ని సందర్శించిన న్యాయమూర్తులు

## నూతన తహసీల్దార్‌ను సన్మానించిన పార్టీల నాయకులు

**ఉప్పునుంతల, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** ఇటీవల తహసిల్దార్ ప్రమీల బాధ్యతలు స్వీకరించడంతో శుక్రవారం బిఆర్ఎస్ మాజీ సర్పంచులు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ కృష్ణ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవీందర్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 9 నెలల కాలంలో నలుగురు తహసిల్దార్లు మారడంతో సమస్యలు ఉన్న రైతులు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ఇలా తరచుగా మారుతుండడంతో ప్రజలకు నమ్మకం కోల్పోతారని ఆయన అన్నారు. సమస్యలు చెప్పుకొని పరిష్కరించుకునే లోపే మారడంతో తరచుగా రైతులు, భూ సమస్యలను వారు కార్యాలయం చుట్టూ నిత్యం తిరగాల్సి వస్తుందని అన్నారు. ప్రభుత్వ పక్షాన, ప్రజల పక్షాన అధికారులు నిస్పక్షపాతంగా పని చేయాలని కోరారు. సన్మానించిన వారిలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవిందర్‌రావు, సర్పంచ్‌లు సంఘం మాజీ అధ్యక్షుడు బాలునాయక్, తాడూరు శివుడు, తాడూరు కృష్ణయ్య, లత్తిపూర్ మాజీ సర్పంచ్ మల్లేష్, లింగమయ్య యాదవ్, పరమేశ్వర్, ఉప్పరిపల్లి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ రత్లావత్ కృష్ణ, నరసింహారెడ్డి, గోవింద్‌సింగ్, రతన్‌సింగ్,రేషన్ డీలర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిశెట్టి కుమారస్వామి తదితరులు ఉన్నారు.



తహసిల్దార్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వండి మున్సిపల్ చైర్మన్

**ఆత్మకూర్ సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :** పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రీ రవికుమార్ యాదవ్ మున్సిపల్ కమిషనర్ నాగరాజు తదితరులు విజ్ఞప్తి చేశారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డులో పాలకవర్గ సిబ్బందితో కలియ తిరుగుతూ పరిశుభ్రతపై ప్రజలకు తగు సూచనలు చేశారు ప్రధానంగా ప్రస్తుతం వర్షాకాల నేపథ్యంలో మురుగునీరు దరిచేరనీవ్వకుండా నిలువ నీటిని కూడా ఎప్పటికప్పుడు పారబోస్తూ అంటువ్యాధుల నివారణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతినిత్యం మున్సిపల్ సిబ్బంది చేస్తున్న ప్రయత్నాలకు తమ వంతు సహకారం అందించాలని తద్వారా అంటువ్యాధుల నివారించగలిగిన వారమవుతామని వారు పేర్కొన్నారు. పరిశుభ్రత అనే ప్రాధాన్యంగా ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని వారు సూచించారు. అంతకు ముందుగా వార్డులోని వీధులలో కళ్ళు తిరుగుతూ బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయిస్తూ ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ చెన్నయ్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఏఎన్ఎంలో ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



ఒకటో వార్డులో నిలువ నీటిని పారబోయిస్తున్న మున్సిపల్ చైర్మన్

## జిల్లాలో అదనంగా ఇద్దరు సిఐలను కేటాయించండి

**గద్వాల, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లాలో పట్టణాలలో పెరుగుతున్న జనాభాకి అనుగుణంగా అయిజ పట్టణానికి అర్బన్, పోలీస్ స్టేషన్ తో పాటు అయిజ పట్టణ కేంద్రంగా సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేయాలని అలాగే గద్వాల పట్టణంలో ఎస్‌హెచ్ఓ అధికారాలను ఎస్సై స్థాయి నుండి సిఐ స్థాయికి పెంచాలని, అప్ గ్రేడ్ చేయాలని జిల్లా ఎస్పీ కి వినతిపత్రం ఇచ్చినట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి తెలిపారు. అందుకు జిల్లా ఎస్పీ సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్కబోటీ, గద్వాల్ ఎమ్మెల్యే పోటీ చేసిన అభ్యర్థి బలిగెర శివారెడ్డి , జిల్లా మహిళా మోర్చా అధ్యక్షులు మాజీ చైర్మన్ కృష్ణవేణి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు దేవదాస్, కౌన్సిలర్ రజక జయశ్రీ, రాష్ట్ర ఓబిసి కార్యవర్గసభ్యులు అనిల్‌కుమార్, రాష్ట్ర బిజెవైఎం కార్యవర్గ సభ్యులు ఢిల్లీ వాలా క్రిష్ణ, జిల్లా మీడియా ఇంచార్జి తెలుగు కేశవ్ తదితరులు ఉన్నారు.



జిల్లా ఎస్పీకి వినతిపత్రం ఇచ్చిన బీజేపీ నాయకులు

## భూత్పూర్ నూతన ఎమ్మార్వో రహమాన్‌కు సన్మానం..!!



భూత్పూర్ నూతన ఎమ్మార్వో రహమాన్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**భూత్పూర్,సెప్టెంబర్ 27,ప్రభాతవార్త :** భూత్పూర్ మండల రెవెన్యూ నూతన అధికారి రహమాన్‌ను శుక్రవారం పలు పార్టీల నాయకులు,సంఘాల నేతలు పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించారు.సన్మానించినవారిలో కాంగ్రెస్ నాయకులు హరియా నాయక్,ఆగిరి రవి,శివరాములు,కోరె పవన్,చందు నాయక్,కెంద్యాల సునీల్,మన్యం,కృష్ణయ్య,గడ్డఎర్రన్న తదితరులు పాల్గొనగా,వెల్కిచర్ల గ్రామానికి చెందిన ఎస్సీ సంఘం నాయకులు యాదయ్య,భీమయ్య,రామకృష్ణ,బాల్‌నాగయ్య, సాయిలు నూతన ఎమ్మార్వో రహమాన్‌ను సన్మానించినవారిలో ఉన్నారు.

## అమరచింత తహశీల్దార్‌గా రవికుమార్

**అమరచింత సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :** అమరచింత మండల తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న రమేష్ రెడ్డి వనపర్తి జిల్లాకు బదిలిపై వెళ్లారు.అచ్చంపేటలో ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్‌మెంట్‌లో డీటీగా విధులు నిర్వహిస్తున్న రవికుమార్ శుక్రవారం అమరచింత మండల తహశీల్దారు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన తహశీల్దారు రవికుమార్ మాట్లాడుతూ,అమరచింత మండలంలోని ఉన్న రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అలాగే పార్టీలకతీతంగా సహకరించాలని ఆయన కోరారు. అలాగే కార్యలయం సిబ్బంది సహకరించాలని ఆయన కోరారు.



## వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**పెబ్బేరు సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం శాఖ పురం గ్రామం నందు డ్రైడే కార్యక్రమము లో భాగంగా వారు మాట్లాడుతూ దోమలు పెరగకుండా డ్రైడే గురించి వ్యాధులు ప్రజలకుండా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి శుక్రవారం మంగళవారము రోజు ఇంటి ముందర ఇంటిపై కప్పున ఉన్న ప్లాస్టిక్ కంటైనర్స్ పగిలిపోయిన కుండలు, పూల కుండీలు, ఎయిర్ కూలర్లు ,సిమెంటు ట్యాంకులలో ,పాత టైర్లలో నీళ్లు నిలుపకుండా చూసుకోవాలని వైద్య సిబ్బంది గ్రామ ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్ ఆశ వర్కర్లు,గ్రామపంచాయతీ సిబ్బంది,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



## వివాహిత అదృశ్యం

**గోపాల్‌పేట సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :** గోపాల్‌పేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన ముచ్చుమారి అంజలి, వయస్సు 40 సంవత్సరాలు,తన భర్త అయిన ముచ్చు మారి నాగేషుతో ఎనిమిది నెలల క్రితం గొడవపడి 2024 జనవరి ఐదవ తారిఖు రోజున ఇంట్లో నుండి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయిందని, నాటి నుండి కుటుంబ సభ్యులు ఎంత వెతికినా దొరకలేదని,సెప్టెంబర్ 26వ తేదీన గోపాల్ పేట పోలీసులకు ఫిర్యాదు చేశారని ,కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



ముచ్చుమారి అంజలి

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

◆ క్రీడాభివృద్ధికి నిధుల కేటాయింపు ◆ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** క్రీడలతోనే మానసిక, శారీరక ధృఢత్వంతో పాటు ఉల్లాసం కలుగుతుందని, స్నేహ బంధం ఏర్పడుతుందని, క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాకారులు స్నేహపూర్వకమైన క్రీడలను ఆస్వాదించాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని సాయినగర్ జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన డివిజన్ స్థాయి క్రీడోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై కాగడను వెలిగించి క్రీడా జెండాను ఆవిష్కరించి క్రీడలను ప్రారంభించారు. ప్రభుత్వం క్రీడాభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తూ విద్యార్థులను క్రీడారంగంలో మరింత ఉన్నతంగా రాణించడానికి అన్ని రకాల వసతులు,సదుపాయాలు కల్పిస్తుందన్నారు. సాయినగర్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు అదనపు గదుల నిర్మాణానికి రూ.6లక్షలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ కొరకు రూ.60లక్షలు మంజూరు చేయడమైందని, త్వరలోనే పనులు ప్రారంభించి నిరుద్యోగ యువతీ, యువకుల పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నటువంటి యువకులందరికి అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి మండల కేంద్రాల్లో రాజీవ్‌గాంధీ మిని స్టేడియాన్ని ఏర్పాటు చేయబోతున్నామని, పైలెట్ ప్రాజెక్టు క్రింద 3 మండలాలను ఎంపిక చేశామని, త్వరలోనే అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియాన్ని రాజీవ్‌గాంధీ స్టేడియంగా మారుస్తూ అన్ని రకాల వసతులతో ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. నల్లమల్లలోని విద్యార్థులు మట్టిలో మణిక్యాలని, వారి జ్ఞాపకాలను వెలికితీయడానికి ప్రభుత్వం తన వంతు సహాయంగా ఎల్లవేళలా కృషి చేస్తుందని, విద్యార్థులందరు విద్యపై ప్రత్యేక దృష్టి సారించి చదువుకొని మంచి పేరు ప్రఖ్యాతాలను తీసుకొని రావాలని సూచించారు.



క్రీడా కాగడను ప్రదర్శిస్తున్న ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే

# తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలి

-మిషన్ భగీరథ సహాయకులు అందుబాటులో ఉండాలి
-అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** మిషన్ భగీరథ పథకం ద్వారా నీటిని సరఫరా చేస్తున్న సహాయకులు, ప్రజలకు అందుబాటులోఉండి ప్రతినిత్యం తాగునీటిని అందించి ప్రజల దాహార్తిని తీర్చేందుకు కృషి చేయాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని నడింపల్లి గ్రామంలో మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీటి సహాయకులు శిక్షణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మిషన్ భగీరథ అధికారులు ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సరఫరా చేసే సహాయకులకు శిక్షణను అందించి ప్రజలందరికి తాగునీరు అందించే విధంగా సహాయకులు అందుబాటులో ఉండేందుకు ఏర్పాటు చేసిన శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ నుంచి ఒక వ్యక్తికి మండల స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని,చేతి పంపుల మరమ్మత్తులు, పైపు లైన్ల లీకేజీలు అరికట్టడం, పంపుసెట్లు, ప్యానెల్ బోరుల నిర్వహణ, నీటి నాణ్యత పరీక్షలపై అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన సూచించారు. జిల్లా వ్యాప్తంగా మంచినీటి సరఫరాను మెరుగుపరుస్తూ ఎక్కడకూడా నీటిఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు శిక్షణ అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న మిషన్ భగీరథ అధికారులు

# పౌష్టికాహారం లోపంతోనే అనారోగ్యాలు

**అచ్చంపేట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం సక్రమంగా అందించకపోవడంతోనే అనారోగ్య పాలవుతున్నారని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఐసీడీఎస్ పథకం ద్వారా పోషకాభియాన్ పథకాన్ని ప్రవేశ పెట్టి పేదలకు నాణ్యమైన ఆహారాన్ని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తూ సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం అచ్చంపేట పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్‌కార్యాలయంలో ఐసీడీఎస్ ప్రాజె క్టు బల్మూర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకా భియాన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చేపట్టిన పోషన్ అభియాన్ కార్యక్రమం ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గర్భిణీలు, చిన్నారులు తీసుకునే ఆహరంలో పౌష్టికాహారం ప్రాధాన్యతను గుర్తించి ప్రజలకు అవగాహన కల్పించడంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య ఆరోగ్య శాఖతో పాటు గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలను సమన్యాయం చేసుకుంటూ పనిచేయడం శుభపరిణామ మన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

# జీవన జ్యోతి, సురక్ష యోజన బీమా పాలసీలు చేయించుకోవాలి

◆ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి సెప్టెంబరన27 ప్రభాతవార్త :** జిల్లాలోని పారిశుధ్య కార్మికులకు అందరూ జీవన జ్యోతి ,సురక్ష యోజన భీమా పాలసీలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. స్వచ్ఛతహి సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యలయంలో ప్రత్యేక క్యాపు ఏర్పాటు చేసి మున్సిపాలిటీలో పనిచేస్తున్న 162 మంది పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి,భీమాచేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు అందరికీ వైద్య పరిక్షలు నిర్వహించి రిపోర్టులు వచ్చాక అవసరమైన వైద్య సేవలు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మి కులు అందరూ వైద్య పరిక్షలు చేయించుకోని భీమా పాలసీ సౌకర్యాన్ని సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. కేవలం 350 రూపాయలు కట్టడం వల్ల కార్మికునికి ఒక భీమా కల్పించినట్లు అవుతుందన్నారు. ఏదైనా అకస్మాత్తుగా ప్రమాదం జరిగితే కార్మికుని కుటుంబం భీమా వల్ల పొందవచ్చు అన్నారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు అందరికీ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య విషయమై వ్యక్తిగత పుస్తకం ఇవ్వవడం జరుగుతుందని,తద్వారా కార్మికునికి ఎప్పుడు ఏ ఆరోగ్య సమస్య వచ్చినా సులువుగా వైద్యం చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆరోగ్య సమస్య వచ్చినా సులువుగా వైద్యం చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆరోగ్య పరీక్షలు,భీమా సౌకర్యం పారిశుధ్య కార్మికులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ పి మహేష్ మాట్లాడుతూ కార్మికులుఆరోగ్యంగా ఉంటేనే వనపర్తిజిల్లా ఆరోగ్యంగా పరిశుభ్రంగా ఉంటుందని అన్నారు. అందుకే పారిశుధ్య కార్మికుల ఆరోగ్య నిమిత్తం ప్రతి నెల హెల్త్ క్యాంపు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్ ,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ వి.కృష్ణ కౌన్సిలర్లు, పారిశుధ్య కార్మికులు ,లీడ్ బ్యాంక్ సిబ్బంది, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్



సమావేశానికి హాజరైన మున్సిపల్ కార్మికులు

# నిధి ఆప్కే నికాట్‌తో ప్రయోజనం శూన్యం

◆ పిఎఫ్‌లో తప్పులను సరి చేయనందుకు బహిష్కరించాం ◆ ఐఎఫ్‌టియు నేతలు వెల్లడి

**చిన్నచింతకుంట, సెప్టెంబరు 27 ప్రభాత వార్త:** నిధి ఆప్కేని కాట్‌తో బీడీ కార్మికులకు సంబంధించిన పిఎఫ్‌లో తప్పులను సరి చేయాలని కానీ ఎక్కడ కూడా తప్పులను సరి చేయకపోవడంతో గురువారం మండల కేంద్రంలోని రెడ్డిబీడీ ఫ్యాక్టరీకి నారాయణ పేట జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి సుందర్‌రాజు రాగా నిధి ఆప్కే నికాట్ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) ఆధ్వర్యంలో వినతి అందజేసి కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి జెఎన్ దేవదానం,రాష్ట్ర నాయకులు పి.అరుణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా 20వేల బీడీ కార్మికులుల బీడీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారు. వారికి గత20 సంవత్సరాల క్రితంమాయూనియన్ పోరాటం ఫలితంగాబీడీ యాజమాన్యం కార్మికులను పిఎఫ్ సభ్యులుగా చేర్చారు. 20 సంవత్సరాల క్రితం ఆధార్ కార్డు లేదు, అప్పటి రేషన్,ఓటుకార్డు మాత్రమే ఉన్నాయి. రేషన్‌కార్డు ఆధారంగాపీఎఫ్‌లో పేర్లు నమోదు చేయించమన్నారు. 2013లో వచ్చిన ఆధార్ కార్డు ఎందుకు కొలమానంగా తీసుకుంటున్నారో మాకు అర్థం కావట్లేదన్నారు. కార్యక్ర మంలో జిల్లా కార్యదర్శి ఎ. కొండన్న, జిల్లా ఉపాధ్యక్షులు కోళ్ళ వెంకటన్న, జిల్లా కార్యదర్శి చంద్రన్న, కార్మికులు యాదమ్మ, జయమ్మ, పద్మమ్మ, గోపాల్, రవి తదితరులు పాల్గొన్నారు.



వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

# ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**అమరచింత సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణంగౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ జిఎస్ గోపిఅన్నారు. శుక్రవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని ఆయా వార్డులలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా ఆయా వార్డులలో పిచ్చి మొక్కల ను తొలగించి పరిశుభ్రంగా చేశారు. అలాగే ఇంటి ముందు ఉన్న డ్రమ్ము లలో నిలువ నీటిని సిబ్బంది పారదోలారు. అలాగే పట్టణంలోని దేవాలయ ఆవరణలో శుభ్రపరిచారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజల తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల టైఫాయిడ్,మలేరియా,విష జ్వరాలు నివారణకు ఉపయోగపడుతుందని వారన్నారు. ప్రతి ఒక్కరూ జ్వరాల బారిన పడకుండా ముందు జాగ్రత్త వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్,నూరల్ నజీబ్ ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



డ్రమ్ములో ఉన్న నిలువ నిటిని పారదోలుతున్న అధికారులు

# విద్యార్థులకు బహుమతులు ప్రదానం

**ఆత్మకూర్ సెప్టెంబర్27 ప్రభాతవార్త :** మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన వ్యాసరచన పోటీలలో పట్టణానికి చెందిన శ్రీవాణి విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంతా మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసినటువంటి వ్యాసరచన పోటీలలో శ్రీవాణి విద్యార్థులు పాల్గొని స్వచ్ఛభారత్,వాల్ పెయింటింగ్ విభాగాలలో అత్యంత ప్రతిభకనబరిచి బహుమతులు స్వాధీన పరచుకున్నారు. స్వచ్ఛభారత్ లో ప్రథమౌహం బహుమతిని ఆయోషా రెండవ బహుమతిని అచల మూడవ బహుమతిని ఆనంద్ గెలుచుకోగా వాల్ పెయింటింగ్ భాగంలో పాఠశాలకు చెందిన హర్షిత ఆనంద్ వర్షిని తదితరులతో పాటుగా పలువురు ప్రతిపక్కన గురించి బహుమతులను స్వాధీనపరుచుకున్నారు. వ్యాసరచన పోటీలో అనంతరం ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ మున్సిపల్ కమిషనర్ నాగరాజు,వైస్‌చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి తదితరులు విద్యార్థులను అభినందిస్తూ బహుమతులు ప్రధానం చేశారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్

# వయో వృద్ధులకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుంది

■ అదనపు కలెక్టర్ లోకల బాడీస్ సంచిత్ గంగ్వార్

**వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** వయో వృద్ధులకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వనపర్తి కేడీఆర్ పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి బాలుర జూనియర్ కాలేజి వరకు వయోవృద్ధులక ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీని అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ జెండా ఊపి ప్రారంభించారు. వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారిసంక్షేమం కోసంపాటు పడుతున్నామని తెలిపారు. తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదే అని వారిని జాగ్రత్తగా చూసుకోవాలని,లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,డిస్టిక్ యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ సుధీర్‌రెడ్డి,ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ గంధం నాగరాజు,పోలీస్ డిపార్ట్‌మెంట్ వారు ,రిటైర్డ్ సీనియర్ సిటిజన్ సంఘం సభ్యులు వీణాచారి,సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులుసూర్యనారాయణ, వీరయ్య, సూపరిండెంట్ అరుంధతి, అన్ని విభాగాల అధికారులు సిబ్బంది, జిల్లా వయోవృద్ధుల కమిటీమెంబర్స్ ,ఓల్డ్‌ఏజ్‌హోమ్ నిర్వాహకులు,ఇన్ మేట్స్, వయోవృద్ధులు తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.



వయోవృద్ధుల ర్యాలీలో పాల్గొన్న అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్

# రేపటి ధర్నాను జయప్రదం చేయండి : సీఐటీయూ

**గద్వాల, సెప్టెంబర్27 ప్రభాతవార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న అన్ని రంగాల ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటస్వామి డిమాండు చేశారు. శుక్రవారం స్థానిక న్యూహౌసింగ్ బోర్డులోని పార్కు వద్ద కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉన్న కాంట్రాక్టు వర్కర్స్ ఔట్‌సోర్సింగ్, నాన్ పర్మినెంట్ కార్మికులు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనాలు పెంచాలని కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండు చేస్తూ ఈనెల 28న అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించిన ఆర్థిక పారిశ్రామిక విధానాల వల్ల అన్ని రంగాల్లో ఒప్పంద, తాత్కాలిక ఉద్యోగుల సంఖ్య విపరీతంగా పెరిగిందని, పనికి అనుగుణంగా కార్మికులకు ఉద్యోగ భద్రత కనీస వేతనాలు, అమలు చేయకుండా శ్రమదోపిడీకి గురి చేస్తున్నాయని అన్నారు. దేశ అత్యంత న్యాయస్థానం సైతం సమాన పనికి సమాన వేతనాన్ని ఇవ్వాలని, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా ఒప్పంద, తాత్కాలిక ఉద్యోగులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించిన ప్రభుత్వాలు మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కాంట్రాకక్టు అండ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జరిగే ఈ ధర్నా కార్యక్రమానికి అన్ని ప్రభుత్వ విభాగాల నుండి అందరూ తప్పక హాజరై ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 30న హైదరాబాద్‌లో జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమానికి సైతం హాజరై తమ వ్యతిరేకతకు ప్రభుత్వాలకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లాఅధ్యక్షుడు ఘట్టన్న, కాంట్రాక్టు అండ్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు మహేశ్, లక్ష్మి, ప్రసాద్, హరి శంకర్, సిదమ్మ, సురేశ్, నరేశ్,పద్మ, తేలమ్మ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కాంట్రాక్టు ఉద్యోగుల ధర్నా కరపత్రాన్ని విడుదల చేస్తున్న సీఐటీయూ అధ్యక్షులు వెంకట్‌స్వామి

# చిరుత సంచారంతో భయాందోళనకు గురైతున్న ప్రజలు

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు27 ప్రభాతవార్త:** మండలంలోని బాపనపల్లి, దామరగిద్ద తండా శివార్లలో గతకొన్ని రోజులుగా చిరుత సంచారం చేయడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. సంచరిస్తున్న చిరుత ఇటీవల బాపన్‌పల్లి గ్రామంలో మేకను ఎత్తుకెళ్లి తినగా, తాజాగా దామరగిద్ద తండాలో లేగ దూడను ఎత్తుకెళ్లింది. విషయం తీసుకున్న తండావాసులు పొలాలకు వెళ్లాలంటేనే భయాందోళనకు గుర వుతున్నారు. విషయాన్నిఫారెస్టు అధికారులకుఇచ్చారు ఇప్పటి వరకు రాలేదన్నారు. దామరగిద్ద మండలంలో రోజు రోజుకు చిరుత సంచారం పెరుగుతుందన్నారు. ఏ సమయంలో ఏం సంభవిస్తుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అటవీ శాఖ అధికారులు స్పందించి చిరుత దాడి నుండి రైతులను ఆదుకోవాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



చిరుత దాడిలో మృతి చెందిన లేగదూడ

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదు



**వెల్దండ, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి నిర్ణీత గడువు ద్వారాపదవి విరమణ పరిపాటియేనని, వారు చేసిన ఉత్తమ సేవలతో చిరస్థాయిగా నిలిచిపోతారని పీఆర్‌టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షులు పీ.వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాచూర్ గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో జీహెచ్‌ఎం జీ.వెంకట్‌రెడ్డి పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్ని పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి దంపతులను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత స్థానానికి చేరుకొని పదవి విరమణ చేయడం ఎంతో గర్వకారణమన్నారు. ఆయురారోగ్యాలతో ఉండి సమాజ సేవకై కృషి చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షులు రాంచందర్, మండల అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు జంగయ్య, కిష్టారెడ్డి, రాంకిషన్, మురళి తదితరులు ఉన్నారు.

## 2008 డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు 27 (ప్రభాతవార్త):** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన డీఎస్సీ 2008 అభ్యర్థుల ఒరిజినల్ ధృవపత్రాల పరిశీలన ప్రారంభమైంది. శుక్రవారం 82 మంది అభ్యర్థుల ధృవపత్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పరిశీలించారు. మిగిలిన ధృవపత్రాలను అక్టోబర్ 5వ తేదీ వరకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పరిశీలించనున్నట్లు డీఈఓ ప్రతిరోజు 10.30 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు పరిశీలన కొనసాగుతుందని, అభ్యర్థులందరూ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.

## బిజెపి సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

**మక్తల్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** బిజెపి పార్టీ సభ్యత్వ నమోదుకు మక్తల్ మండలంలో విశేష స్పందన లభిస్తుందని, అన్ని వర్గాల ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పార్టీలోసభ్యత్వం తీసుకుంటున్నారని బిజెపి సభ్యత్వ నమోదు మక్తల్ మండలం ఇంఛార్జి కల్లూరి నాగప్ప పేర్కొన్నారు. మక్తల్ మండలంలోని 50 పోలింగ్ బూత్‌ల పరిధిలో గత 25 రోజులుగానిరంతరాయంగా సభ్యత్వ నమోదు నిర్వహి స్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే మండలంలో దాదాపు 7వేలకు పైగా సభ్యత్వాలు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈనెల చివరి వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగు తుందని, ముఖ్య కార్యకర్తలు,నాయకులు సభ్యత్వ నమోదు విజయవంతం అయ్యేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## పాడి పరిశ్రమ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

**వెల్దండ, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** రాష్ట్ర పాడి పరిశ్రమ కార్పొరేషన్ చైర్మన్ గుత్త అమిత్‌రెడ్డిని శుక్రవారం హైదరాబాద్‌లో కుప్పగండ్ల బీఎంసీయూ చైర్మన్ శ్రీనునాయక్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనునాయక్ మాట్లాడుతూ పాడి రైతులకు అండగా నిలిచి సకాలంలో బిల్లులు అందించి వారిసంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. సన్మానించిన వారిలో రవి, చెన్నయ్యగౌడ్, నాగయ్య, ధన్‌రాజ్, మల్లయ్య ఉన్నారు.

## బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

**మక్తల్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుకునే వయసులో డ్రగ్స్, గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాల మాయలో పడి, వారి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని మక్తల్ ఎస్సై వై.భాగ్యలక్ష్మిరెడ్డి అన్నారు. మక్తల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు పోలీస్ చట్టాలపై అవగాహన కల్పించారు. పోక్సో యాక్ట్, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, ట్రాఫిక్ ఉల్లంఘనలు, డ్రగ్స్, గంజాయి, మద్యం, కమ్యూనల్ గొడవలుతదితర విషయాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పిఎస్ఐశివశంకర్, హెడ్ కానిస్టే బుల్ బలరాం,కళాశాలఅధ్యాపకబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## భావితరాలకు ఆదర్శం వీరనారి ఐలమ్మ

**బిజినపల్లి, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** భావితరాలకు వీరనారి చాకలి ఐలమ్మ ఆదర్శమని పలువురు పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పలువురు ప్రజాప్రతినిధులు,రజక, వివిధ సంఘాల నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ భూమి, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దొరలపై పోరాడినధీశాలి పెత్తందారీగుండెల్లో గుబులు పుట్టించిన వీరనారి ఐలమ్మ అని, ఆమె పోరాటమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాంది పలికిందన్నారు. కార్యక్ర మంలో మాజీ ఎంపిపిశ్రీనివాస్‌గౌడ్, రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షుడు మహేష్‌రెడ్డి, ఆర్.రమేష్, ఆర్.తిరుపతయ్య, సురెందర్‌రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్‌వంగ దామోదర్‌గౌడ్,మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్‌రెడ్డి, కరుణాకర్, సందీప్, ఊర్కొండ రఘుబాబు, ఆయా గ్రామాల రజక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నూతన ఎంఈఓగా సి.శ్రీనివాస్‌రెడ్డి

**తెల్కపల్లి, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** నూతన మండల విద్యాధికారిగా చెన్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గతంలో మండల విద్యాధికారిగా పని చేసిన చంద్రుడునాయక్ చేతుల మీదుగా చార్జ్ తీసుకున్నారు. ఇటీవల తెలంగాణ విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఇప్పటివరకు మండల నోడల్ అధికారిగా పనిచేసిన శ్రీనివాస్‌రెడ్డి నూతన మండల విద్యాధికారిగా నియమించారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది నూతన ఎంఈఓని, మాజీ ఎంఈఓను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సుజీవన్‌రెడ్డి, నరహరి, ఉపాధ్యాయ సంఘ బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాదారి, మదాసి కురువలను ఎస్టీల్లో చేర్చాలి

**బిజినేపల్లి, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాదారి, మాదాసి కురువలను ఎస్సీల్లో చేర్చి న్యాయం చేయాలని మాదాసి, మాదారి కురువలను ఎస్సీల్లో చేర్చి న్యాయం చేయాలని మాదాసి, మాదారి కురువ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మె సత్తయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా ఎంతో వెనుకబాటుకు గురైన కురువలను ఎస్సీ క్యాటగిరిలో చేర్చి కుల ధృవీకరణ పత్రాలు అందజేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కురువల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు విడుదల చేసి కురువల సంక్షేమానికి, అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో డిసిసి ఉపాధ్యక్షుడుగా ఉన్నబంగారి పర్వతాలు కష్టపడి పనిచేస్తూ ఉన్నత స్థాయికి ఎదుగుతుంటే చూసి సహించలేక సోషల్ మీడియాలో తప్పుడు ఆరోపణలు ప్రచారం చేస్తూ బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్న సంబంధిత వ్యక్తిపై చట్టపరంగా చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం వర్కింగ్ రాష్ట్ర అధ్యక్షుడు కురువ శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు కొల్లూరు వేణుగోపాల్, మదిరే తిక్కన్న, రాష్ట్ర నాయకులు ఆంజనేయులు,కత్తి చిన్నభాస్కర్, లింగమూర్తి, కృష్ణయ్య, క్యామ నరసింహ, రిపోర్టర్ అల్లోజి, చికొండ్ర తిరుపతయ్య, చికొండ్ర రాములు ఉన్నారు.

## మంచినీరు అందించి ప్రజల మన్ననలు పొందాలి

**లింగాల, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందించి ప్రజల మన్ననలు పొందాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ బాలరాం నాయక్ అన్నారు. లింగాల మండల కేంద్రంలో గత నాలుగు రోజులుగా నిర్వహించిన గ్రామ మంచినీటి సహాయకులు, శిక్షణ తరగతులు శుక్రవారం ముగిశాయి. ఈ శిక్షణలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈ బాల్‌రాం నాయక్ మాట్లాడుతూ చేతి పంపుల మరమ్మతులు, పంపు సెట్లు, ప్యానెల్ బోర్డులు బాగు చేయడం, నీటి సరఫరా చేసే పైప్‌లైన్లకు, నల్లాలకు లీకేజీలు ఏర్పడితే బాగు చేయడం, నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించడంలో గ్రామ మంచినీటి సహాయకులకు నాలుగు రోజుల పాటు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

## దేవరకద్రలో ఘనంగా వాసవి మాత పల్లకి సేవ

**దేవరకద్ర, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం పల్లకిసేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం దేవస్థానంలో అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర పూజా కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కల్వ కన్నయ్య శెట్టితో పాటు స్థానిక ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి


మున్సిపల్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ తొలి దశ ఉద్యమంలో మంత్రి పదవిని త్యజించి తెలంగాణ వచ్చే వరకు ఎలాంటి పదవులను చేపట్టనని శపథం చేసి చివరి వరకు అలాగే ఉండి మలిదశ ఉద్యమంలో కీలక భూమిక పోషించి తన జీవితాంతం ప్రజల కోసమే అర్పితం చేసి పోరాటం చేసిన మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్‌లు అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్‌లు హాజరై కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి, మలి ఉద్యమాల్లో, బహుజన ఉద్యమంలో పాల్గొన్న ఏకైక వ్యక్తి అని, అతను సూచించిన మార్గంలో యువత ముందుకు నడవాలన్నారు. ఆత్మ గౌరవం కోసం, రాజ్యాధికారంలో సమాన వాటా కోసం నిరంతరం ఉద్యమించాలని, చదువును నిర్లక్ష్యం చేయకుండా ఉన్నత చదువులు చదివి మహోన్నత వ్యక్తులుగా ఎదగాలన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం అతని పేరిటకొండ లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చర్ యూనివర్సిటీ పేరును పెట్టడం చాలా సంతోష కరమన్నారు.కార్యక్రమంలో నాయకులు మేకల రాజేందర్, గోపాల్, దుర్గప్రసాద్, సదానందం గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి,వెంకటేష్, సురేష్, ప్రమోద్,విజయ్‌గౌడ్, మురళి, రవి, నరసింహ, వివేకానంద, శ్రీను, భాస్కర్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పునుంతల, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** స్వాతంత్ర సమరయోధుడు, బడుగు, బలహీన వర్గాల నాయకుడు, తెలంగాణ ఉద్యమ నిర్మాత పద్మశాలి పితామహుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు శుక్రవారం పద్మశాలి సంఘం నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అచ్చంపేట పట్టణంలోని పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కోట కిశోర్, చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి శకుంతల ఆధ్వర్యంలో పద్మశాలి కమ్యూనిటీ హాల్‌లో జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పద్మశాలి కుల బాంధవులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కోట కిశోర్, దాసుపతి, శకుంతల, వనం పర్వతాలు, వనంగీత, గుర్రం హైమావతి, పులిజాల కళ్యాణి, గంజి నిర్మల, కోట ప్రశాంతి, ఇమ్మడి రాజేశ్వరి, గుర్రం మల్లికార్జున్, గంజి రమేష్, దాసు శ్రీనివాసులు, సాకు వెంకట్, క్యామ వెంకట్, క్యామ శేఖర్ పాల్గొన్నారు.

**మక్తల్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** స్వాతంత్ర సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా శుక్రవారం మక్తల్ మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర మరువలేనిదని, ఆయన స్ఫూర్తితోనే మలిదశ ఉద్యమం ఉధృతంగా సాగిందని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఖాదర్‌ఖాన్, ఏఈ సురేష్, కౌన్సిలర్ చీరాల సత్యనారాయణ, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**మూసాపేట, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వేముల గ్రామంలో పంచాయతీ తెలంగాణ బాపూ కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ కృష్ణయ్య బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ అధికారులు, కార్యదర్శులు సురేష్, కార్తీక్, గ్రామస్తులు,గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** స్వరాష్ట్ర సాధనలో అలుపెరగని కృషి చేసిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి అన్నారు. పియు కాలేజీ ఆఫ్ ఫార్మసి సెమినార్ హాల్‌లో బిసి సెల్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్యవక్త డా. భూమయ్య, ప్రత్యేక అతిథులుగా డా. నూర్జహాన్, డా. చంద్రకిరణ్, డా.బషీర్ అహ్మద్, ఎస్సి, ఎస్టీ సెల్ డైరెక్టర్ డా.కుమారస్వామి, బిసి సెల్ డైరెక్టర్ కన్వీనర్ డా. ప్రవీణ పరీక్షల నియంత్రణ అధికారి డా. రాజ్‌కుమార్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణులు డా. విజయలక్ష్మి,డా.శాంతిప్రియ, వివిధ విభాగాల అధిపతులు, డా. శ్రీధర్‌రెడ్డి, జంగం విశ్వనాథ్, డా. రవిందర్‌రెడ్డి, ఒప్పంద అధ్యాపకుల సంఘం నాయకులు డా. రవికుమార్, సురేష్, పిడి శ్రీనివాసులు, నాన్ టీచింగ్ అధ్యక్షులు రామ్మోహన్, పర్వతాలు, అధ్యాపకులు డా.ఈశ్వర్, డా.రవికాంత్ డా. శిలాస్, జ్ఞానేశ్వర్, స్వాతి, రామ్మోహన్, డా. మధు, నాగరాజు, డా.చంద్రశేఖర్, డా.సోమేశ్వరం పాల్గొన్నారు.

**జడ్చర్ల మున్సిపాలిటీలో** :స్వాతంత్ర సమరయోధుడు, కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని జడ్చర్ల పురపాలక సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఇంఛార్జి ఛైర్ పర్సన్ పాలాది సారిక, కమిషనర్ సొంటి రాజయ్య, బాపూజీకి పూలమాలలతో నివాళులర్పించారు.

**బిసి జాగృతి సేన ఆధ్వర్యంలో:** కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని జడ్చర్ల పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్లో ఆయన చిత్రపటటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బిసి జాగృతి సేవ వ్యవస్థపక అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ నివాళులర్పించారు. కార్యక్రమంలో బొల్లెమోని నిరంజన్, గొడుగు నర్సిములు, సురభి, విజయ్‌కుమార్, గోనెల రాధాకృష్ణ, సురభి, రఘు, వెంకటేష్, రాములు, చెన్నయ్య పాల్గొన్నారు.

## జైపాల్ మరణం పార్టీకి తీరని లోటు: ఎమ్మెల్సీ

**బిజినేపల్లి, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అప్పల జైపాల్ యాదవ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్‌రెడ్డి అన్నారు. మంగనూరు గ్రామంలో అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందిన అప్పల జైపాల్ యాదవ్ మృతదేహానికి ఎమ్మెల్సీ కూచుకుల్ల పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మొదటి నుంచి పార్టీకి అండగా ఉంటూ అందరితో కలివిడిగి ఉండే జైపాల్ మరణం తనకు వ్యక్తిగతంగా ఎంతో బాధను కలిగించిందన్నారు. జైపాల్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ వెంట కాంగ్రెస్ నాయకులు కొండ నాగేష్, వెంకటస్వామి, కత్తె ఈశ్వర్, మల్లికార్జున్‌రెడ్డి, పర్వతాలు యాదవ్, బాలరాజు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేయని బీపి మీటర్‌లు!

◆ హెల్త్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన వెంకట్ రామిరెడ్డి

**గద్వాల సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** గద్వాల ప్రభుత్వ ఆసుపత్రి లో బీపి మీటర్లు పని చేయడం లేదని, ఈ విషయం పై హెల్త్ కమిషనర్ కు ఫిర్యాదు చేసినట్లు సామాజిక కార్యకర్త వెంకట్ రామి రెడ్డి తెలిపారు.హెల్త్ కమిషనర్‌కి జిల్లా హాస్పిటల్ గద్వాలలోఅధ్వాన్న పరిస్థితులు నెలుకొన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. హాస్పిటల్ పార్క్ సిలో విచారణ చేయగా కొత్తవి 13 బీపీ ఆపరేటర్లు, ఉన్నవి అన్నారనీ, కాని హాస్పిటల్ లో ఒకటి సూపర్ డెంట్, మరో కటి నర్సి సంగ్ సూపరనెంట్, ఇంకోటి ఆర్ యం ఓ ఉన్న చోట ఉన్నాయని ఉన్నారు. ఒక్కవార్డులో కూడ బీపి, మిషన్ పని చేయడం లేదనీ వెంకట్ రామి రెడ్డి తెలిపారు. అధికారులు ఎవరు కూడా ఆసుపత్రి గూర్చి పట్టించుకోవడం లేదన్నారు. ట్రైనీ సిస్టర్స్, తప్పుడు సమాధానం చెప్పుతున్నారనీ ఆయన తులిపారు. దీని పై జిల్లా కలెక్టర్ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## పార్టీ పటిష్టతకు పాటుపడండి : కొండ ప్రశాంత్‌రెడ్డి

**దేవరకద్ర, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** బిజెపి పార్టీ పటిష్టతకు ప్రతి కార్యకర్త పాటు పడాలని దేవరకద్ర నియోజకవర్గం ఆ పార్టీ ఇంఛార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. దేవరకద్ర మండలం గద్దెగూడెంలో శుక్రవారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించింది. కార్యక్రమానికి కొండ ప్రశాంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి బిజెపి ఎంతగానో పాటుపడుతుందన్నారు. దేశంలో బిజెపితోనే సుస్థిర పాలన సాధ్యమవుతుందన్నారు. పార్టీ కుటుంబ సభ్యులు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ వచ్చే విధంగా తమవంతు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో దేవరకద్ర మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణంరాజు, సభ్యత్వ నమోదు ఇంఛార్జి నారాయణరెడ్డి,గ్రామ నాయకులు దామోదర్, అనిల్, మహేష్,రాము, మహేందర్, దేవేందర్‌లతో పాటు యువ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం

**చిన్నంబావి, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం రాష్ట్రస్థాయి ఆత్మీయ సమ్మేళనం సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు డా. చీమ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొ॥ కోదండరాం, అరుణోదయ కళాకారుని విమలక్క, వెన్నెల గద్దర్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ కారులను విస్మరించిందని నేడు కాంగ్రెస్ ప్రజా పాలనలో ఉద్యమకారులకు తగిన గుర్తింపునిచ్చి, ఉద్యమకారుల ప్రత్యేకసంక్షేమ సంఘం ఏర్పాటు చేసి గ్రామస్థాయి ఉద్యమకారులను గుర్తిస్తామని, వారికి సంక్షేమ పథకాలలో పెద్దపీట వేస్తామని వారు అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆత్మీయ సమావేశానికి చిన్నంబావి మండలం నుండి పెరుమాళ్ళ శ్రీనివాస్, పెరుమాళ్ల తిరుపతి, లక్మోజిలు పాల్గొన్నారు.

## పాఠశాల పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచాలి

**లింగాల, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** పాఠశాల పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచాలని ఎంపిడిఓ ఆంజనేయులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా ప్రాథమికోన్నత పాఠశాల పరిసరాలను పరిశీలించి, పరిసర ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. పాఠశాలలో భోజనాన్ని పరిశీలించి అందులో కావలసిన వసతుల ఏర్పాటు కోసం పరిశీలించారు. స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా పార్టీలకతీతంగా గ్రామస్తులతో కలిసి రోడ్లను శుభ్రం చేశారు. శ్రీ కోదండరామాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రీట్ లైటింగ్ విధానాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మామిడి రైతులకు యజమాన్య పద్ధతులపై అవగాహన

**వీపనగండ్ల సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో మామిడి రైతులకు నెలవారిగా చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులపై, క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని ఉద్యానవన శాఖ మండల అధికారి కృష్ణయ్య తెలిపారు. ఆయన ఈ సందర్భంగా శుక్రవారం నాడు జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. భారత ప్రభుత్వం క్లస్టర్ డెవలంమెంట్ ప్రోగ్రాంలో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను మామిడి క్లస్టర్‌గా ఎంపిక చేయడం జరిగింది అని ఆయన అన్నారు. ఉమ్మడి జిల్లాలో సుమారుగా 57 వేల ఎకరాలలో మామిడి తోటలు సాగు అవుతుండగా అందుకుగాను కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను మెగా క్లస్టర్‌గా కేటాయించింది అని తెలిపారు దీని ముఖ్య ఉద్దేశ్యం మామిడి పంటకు ముందు, పంట దశలో,కోత అనంతరం సంబంధించిన యాజమాన్య చర్యలు సకాలంలో చేపడుతూ, మామిడి విలువ ఆధారిత ఉత్పత్తులను పెంపొందించడంలో ఉన్నఇబ్బందులను పరిష్కరిస్తూ, రవాణా,మార్కెటింగ్ బ్రాడింగ్ విలువను పెంచుతూ,దేశవిదేశీయ మార్కెట్లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రైతులకు అధిక లాభాలు పొందే విధంగా మౌలిక వసతులు, సదుపాయాలను అభివృద్ధి చేస్తూ కోత అనంతర నష్టాన్ని నివారించి రైతుల ఆదాయాన్ని పెంచి, బ్రాండ్ ప్రమోషన్ ద్వారా అధిక ఆదాయంవచ్చే విధంగా రైతులకు శిక్షణకార్యక్రమాలు అందించడం జరుగుతుంది అని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల నుండి కల్పించబడే రాయితీలను కూడా రైతులకు అందజేయడం జరుగుతుంది అని అన్నారు. దేశవ్యాప్తంగా 53 ఉద్యాన క్లస్టర్లను గుర్తించగా,ఫైలట్ బేసిస్‌లో మహబూబ్‌నగర్ జిల్లాను ఎంపిక చేసుకొని ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు. అయితే అందులో భాగంగా వీపనగండ్ల ప్రాంతంలో వెలగొండ, వీపనగండ్ల, కల్వరాల్ల, గోవర్ధనగిరి తదితర గ్రామాలలో మామిడి సాగు చేయ డం జరుగుతుందని ప్రత్యేకంగా ఈ ప్రాంతం పై దృష్టి సారించడం జరుగు తుందని ఆయన తెలిపారు. మామిడి ఎగుమతిని పెంచే విధంగా, నాణ్యత ప్రమాణాలు పెంచడానికికై రైతులు తగు సూచనలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇక్కడి మామిడి రైతు మంచిగా సస్యరక్షణ చర్యలు చేపడితే ఇక్కడ ఉండే వాతావర ణానికి మామిడి కాయ దిగుబడి బాగా రావడంతో పాటు పండు స్వీటును ఇస్తుందని అందుకోసం ఇక్కడి నెలలో పండే మామిడి భారతదేశంలోనే కాకుండా ఇతర దేశాలకు కూడా అమెరికా, రష్యా ,స్విజర్లాండ్ లకు కూడా ఎగుమితి చేయడానికి ఇక్కడి మామిడి అనుకూలంగా ఉందని అందుకోసమే భారత ప్రభుత్వము ఈ ప్రాంతాన్ని ఎంపిక చేసి మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లానే గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు. అదే విధంగా నెలవారిగా తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులైన కొమ్మ కత్తిరింపులు, కొమ్మ కత్తిరింపులు తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎరువుల యాజమాన్యం,పూత,పిందె దశలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలు,పూత,పిందే రాలకుండా చేపట్టవలసిన చర్యలు,కోతదశలో పాటించవలసిన మెలకువలు,పంటకోత అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మదనపురం క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం లో భాగంగా రైతులకు అందజేసేవివిధ పథకాలు వాటిరాయితీలు తదితర వివరాలను తెలంగాణ ఉద్యాన అభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్ నర్సయ్య,అదే విధంగా మామిడి సప్లై చెన్లో రైతులు విస్మరిస్తున్న అంశాలనుకూలంకషంగా వివరించి మామిడిపండ్ల దిగుబడి పెరిగే విధంగా, నాణ్యత ప్రమాణాలు పెంచుకొని ఎగుమతి చేసి మంచి ధర పలికిరైతుకు లాభం వచ్చేవిధంగా మెలకువలను గురించి జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమశాఖ అధికారి డి.నాగిరెడ్డిరైతులకు వివరించడం జరిగింది.ఉద్యానఅధికారులు కృష్ణయ్య, సురేశ్, శివతేజ, మామిడి రైతు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.


తెలంగాణ ఉద్యాన అభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్ మాట్లాడుతున్న నరసయ్య


సమావేశానికి హాజరైన మామిడి రైతులు

# ఘనంగా నిర్వహించిన పర్యాటక దినోత్సవం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్**

**వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్27 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలోని విశేషమైన,పర్యాటక ప్రాంతాల గురించి ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పర్యాటక అధికారి ఆధ్వర్యంలో వనపర్తి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పర్యాటక దినోత్సవం ప్రాధాన్యత పై విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ ,చిత్రలేఖనం పోటీలు నిర్వహించగా మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు అదనపు కలెక్టర్ ప్రశంసా పత్రంతో పాటు బహుమతులు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో శ్రీరంగపూర్,పామాపురం, చంద్రఘడ్,పానగల్ కోట,చల్లా ఘణపూర్ కోటలు ఉన్నాయని అప్పుడప్పుడు వాటిని సందర్శించి ఆహ్లాదం,ఆరోగ్యాన్ని పొందవచ్చు అన్నారు. సోషల్ మీడియా ద్వారా,స్నేహితులకు చెప్పడం ద్వారాఒక ప్రాంతం ప్రాచుర్యంపొందుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలో పారిశుద్యం పై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టాలని, తమ ఇంటి ఆవరణ,పరిసరాల్లో చెత్త వేయకుండా చెత్త బుట్టలోనే చెత్త వేసే విధంగా చూడాలని విద్యార్థులను సూచించారు. పరిసరాల పరిశుభ్రత పర్యాటక రంగంతో ముడిపడి ఉంటుందని అన్నారు. ప్రాంతం పరిశుభ్రంగా ఉన్నప్పుడే పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. జిల్లా టూరిజం,జిల్లా పౌర సంబంధాల అధికారి పి.సీతారం, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్‌రెడ్డి,కస్తూర్బా విద్యాలయ ఎస్.ఓ లోహిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు ప్రశంస పత్రాన్ని అందజేస్తున్న అదనపు కలెక్టర్

# ఐఎస్ఐ గుర్తింపు ఉన్న విత్తనాలు మాత్రమే రైతులు కొనాలి

- ◆ జిల్లా లీగల్ అథారిటీ కార్యదర్శి జి.సబిత
- ◆ 28న జాతీయ లోక్ అదాలత్
- ◆ భూ తగాదాలు ఇరుపక్షాలు సామరస్యంగా పరిష్కరించుకోవాలి: ప్రిన్సిపల్ జూనియర్ న్యాయమూర్తి పి.మౌనిక


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా లీగల్ అథారిటీ కార్యదర్శి జి.సబిత

**తెల్కపల్లి, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** రైతులు గుర్తింపు పొందిన డీలర్ల వద్ద ఐఎస్ఐ ముద్రించిన విత్తనాలు, ఎరువులను మాత్రమే కొనుగోలు చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా లీగల్ అథారిటీ కార్యదర్శి జి.సబిత అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం నాగర్‌కర్నూల్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో రైతులకు ప్రజలకు అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ వ్యాపారస్తుల దగ్గర విత్తనాలు, ఎరువులు కొన్నప్పుడు వెంటనే రసీదు పొందాలని రైతులకు సూచించారు. నకిలీ విత్తనాలు అయితే వినియోగదారుల ఫోరంలో కేసు వేసుకుని నష్టపరిహారం పొందవచ్చని సూచించారు. భూములు, ప్లాట్లు కొనేముందు వాటిని ముందుగా పరిశీలించి సక్రమంగా ఉంటేనే కొనుగోలు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ న్యాయమూర్తి పి.మౌనిక మాట్లాడుతూ సమాజంలో భూతగాదాల వల్ల అక్కాచెల్లెల్లు అన్నదమ్ముల మధ్య ఘర్షణలు ఏర్పడుతున్నాయని తద్వారా ఆత్మీయ అనుబంధాలు పల్చబడి క్రిమినల్ కేసులు అవుతున్నాయని అలా కాకుండా కుటుంబ సభ్యులు గ్రామ పెద్ద సమక్షంలో సామరస్యంగా పరిష్కరించుకోవడం కోసం ప్రయత్నం చేయాలని సూచించారు. ఈనెల 28న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా రాజీ అయ్యే కేసులు, క్రిమినల్ కేసులు పరిష్కరించుకోవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం గ్రామ పరిసరాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో న్యాయవాదులు, అలవేందర్‌గౌడ్, మధు సూదన్ రావు, శ్యాంప్రసాద్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, రామచందర్, శంకర్, దయానంద్, రమేష్,జగదీష్, ఎస్సై బి. నరేష్, గ్రామ కార్యదర్శి పరిజానబేగం, కేశవరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.


సమావేశానికి హాజరైన రైతులు

# విద్యార్థుల చదువు, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగా రావు**

**గద్వాల, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :** విద్యార్థుల చదువు, వారి ఆరోగ్యం, పాఠశాల పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగా రావు అన్నారు. శుక్రవారం గద్వాల్ మండలం వీరాపురం సమీపంలోని ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ జూనియర్ కళాశాలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)నర్సింగా రావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కాలేజీలో విద్యార్థుల అభ్యసన విధానాలను పరిశీలించారు. విద్యార్థులతో సన్నిహితంగా మాటాడి వారి బోధన విధానాలు, అవగాహన స్థాయి, ప్రగతి గురించి తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రతిభను విశ్లేషిస్తూ విద్యాలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు మార్గదర్శక సూచనలు చేశారు.విద్యార్థుల జీవితాలను సక్రమంగా తీర్చిదిద్దడంలో మంచి విద్యా ఎంత ముఖ్యమో ఉపాధ్యాయులు సక్రమంగా శ్రద్ద వహించి, విద్యార్థులకు వారి ప్రతిభను పెంపొందించేందుకు కొత్త విధానాలను అమలు చేయాలని సూచించారు. చదువుతో పాటు విద్యార్థులో శారీరక, మానసిక అభివృద్ధి సైతం అత్యంత ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యత పై కూడా దృష్టి సారించాలని అన్నారు. భోజనం సమయంలో అందించే ఆహారంవారి ఆరోగ్యానికి ఎంతో కీలకమని,ఆహార నాణ్యతకు ఎలాంటి రాజీ ఉండకూడదని ఆయన అధికారులకు తెలిపారు. ప్రతి రోజు విద్యార్థులను ఆరోగ్యకరమైన ఆహారం అందించాలని, దానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. విద్యార్థులు చదివే వాతావరణం పరిశుభ్రంగా ఉండటం ద్వారా ఆహ్లాదకరంగా, ఏకాగ్రతతో చదువుకోవచ్చని అన్నారు. ప్రిన్సిపల్ , పాఠశాల సిబ్బందిని పాఠశాల పరిసరాలను ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, అక్కడ ఎలాంటి అపరిశుభ్రత ఉండకూండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

**బాదేపల్లి జడ్పీహెచ్ఎస్‌ను సందర్శించిన 12వ వార్డు కౌన్సిలర్ సామ రఘురాంగౌడ్**

**జడ్చర్ల, సెప్టెంబరు27 ప్రభాతవార్త:** కాంట్రాక్టర్‌కు బిల్లులు మంజూరు చేయకపోవడంతో విద్యార్థులకు గుడ్డు, పల్లిచిక్కిలు అందడం లేదని 12వ వవార్డు కౌన్సిలర్ సామ రఘురాంగౌడ్ ఆరోపించారు. జడ్చర్ల జడ్పీహెచ్ఎస్ బాలుర బాదేపల్లిలో మధ్యాహ్న భోజనంలో కొన్ని రోజులుగా గుడ్లు, పల్లి పట్టీలు ఇవ్వడం లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు అందడంతో శుక్రవారం మధ్యాహ్నం పాఠశాలను కౌన్సిలర్ తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. ఇదే విషయమై హెచ్ఎంచంద్రకళను వివరణ కోరగా ఆగస్టు వరకుపల్లి చిక్కిలు, గుడ్డు అందించామని,సెప్టెంబర్ నెలలోనే సరఫరా చేయని మాట వాస్తవమేనన్నారు. ఇదే విషయాన్ని జిల్లా ఉన్నతాధికారులకు కూడా తెలిపినట్లు హెచ్ఎం వెల్లడించారు.ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులు మంజూరు చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని సరఫరా చేయాలని కౌన్సిలర్ కోరారు. అనంతరం ఆయన విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు.



## కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం రేపటి తరానికి ఆదర్శప్రాయం...

(మొదటి పేజీ తరువాయి)

ఖాజా నాజీమ్అలీ, పీడీ డీఆర్డీఏ చిన్న ఓబులేష్, పద్మశాలి సంఘం నాయకులు జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి, సభ్యులు నిరంజన్, కుమారస్వామి, రామకృష్ణ, శేఖర్ తదితరులు ఉన్నారు.జిల్లా ఎస్పీ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజాస్వామిక వాదిగా, పీడిత ప్రజల పక్షపాతిగా, ఉద్యమకారుడిగా, నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయ నాయకుడిగా ఆయన జీవితం రేపటి తరానికి ఆదర్శప్రాయమన్నారు. తొలి తరం ఉద్యమ నాయకులు తెలంగాణ ఉద్యమంతో పాటు అనేక ఉద్యమాల్లో క్రియాశీలకంగా నిలిచిన బాపూజీ బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే పరమావధిగా తన జీవిత కాలం అంతా ప్రజల కోసమే పరితపించారని ఆయన కొనియాడారు.కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఏడీడీఎల్ ఎస్పీ సీమెచ్ రామేశ్వర్, నాగర్‌కర్నూల్ జిల్లాలోఉన్న డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## నిథంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం

**పాల్గొన్న పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని గచ్చిబౌలిలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ ఆసుపత్రి మేనేజ్‌మెంట్ (నిథం) లో నిర్వహించిన వేడుకల్లో పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు.యువ టూరిజం క్లబ్స్‌ద్వారా తెలంగాణ పర్యాటకాన్ని ప్రోత్సహిస్తూ, సంస్కృతి, వారసత్వ పరిరక్షణ, పర్యాటకంలో యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో విశేష కృషి చేసిన మహబూబ్‌నగర్, వరంగల్, జగిత్యాల జిల్లాల కలెక్టర్లు, పర్యాటకులకు ఆతిథ్య రంగంలో విశేష సేవలు అందిస్తున్న రెస్టారెంట్, హోటల్ నిర్వాహకులకు మంత్రి అవార్డులకు అందజేశారు. విద్యార్థినిలు, కళాకారులు ప్రదర్శించినశివప్రియం, కాకతీయం,కూచిపూడి, పేరిణి, నృత్యరూపాలు ఆకట్టుకున్నాయి.దేశభక్తి, తెలంగాణ ప్రగతి, పర్యాటక ప్రదేశాలనుతెలియజేస్తూ ఆలపించిన ప్రత్యేకగీతాలు, నాటికలు, పాటలకుఅనుగుణంగా నృత్యాలు చేశారు.నృత్యాలు చేసిన విద్యార్థులను, కళాకారులను మంత్రి జూపల్లి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి, పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి వాణిప్రసాద్, పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌ప్రకాష్‌రెడ్డి, టూరిజం డైరెక్టర్ ఇలా త్రిపాఠి, భాషా, సాంస్కృతికశాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, బాక్సర్ నిఖత్ జరీనా, సింగర్ సాకేత్ పాల్గొన్నారు

## 1400 యువర్ టూరిజం క్లబ్ ఏర్పాటు

**మంత్రి జూపల్లి నుంచి అవార్డు అందుకున్న కలెక్టర్**

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు27 ప్రభాతవార్త:** రాష్ట్రంలోనే అత్యధికంగా 1400 యువ టూరిజం క్లబ్‌లు ఏర్పాటు చేసినందుకు గాను శుక్రవారం హైదరాబాద్‌లోని ఇన్నిటిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ ఆసుపత్రి మేనేజ్‌మెంట్ సంస్థలో రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లికృష్ణారావు చేతుల మీదుగాఅవార్డు అందుకుంటున్న మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిరబోయి, జిల్లా టూరిజం అధికారి యు.వెంకటేశ్వర్లు, యువ టూరిజం క్లబ్ నోడల్ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్‌లు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి యెన్నం భరోసా

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** ఆసిడ్ దాడికి గురైన కుటుంబానికి మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అండగా నిలిచారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని క్రిస్టియన్‌పల్లి డబుల్ బెడ్రూంలో నివసిస్తున్న ఇందిర కేశవులు కుటుంబ వ్యక్తులు పైన బీహార్‌కు చెందిన వ్యక్తి రెండు నెలల క్రితం ఆసిడ్ దాడి చేయడంతో కేశవులు కుటుంబంలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వారిని పిలిపించుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రూరల్ ఎస్పైని పిలిపించి ఇలాంటి వ్యక్తుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు.గాయపడ్డవారికి సర్జరీకి సహకారం అందిస్తానని, మీరు ధైర్యంగా ఉండాలని కేశవులు కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అలాగే ఎమ్మెల్యే ఆదేశానుసారం శుక్రవారం కేశవులు కుటుంబానికి నిత్యావసర సరుకులను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందజేశారు. రాజుభాయ్, రమేష్, మహేష్, లింగమయ్య పాల్గొన్నారు.

## బికెఎస్ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు27 ప్రభాతవార్త:** భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేద్దామని శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో బికెఎస్ రాష్ట్ర నాయకులు వెంకోబా ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ కిసాన్‌సింఘ్ రైతు, దేశ శ్రేయస్సు కొరకు ఏర్పడ్డ సంస్థ అన్నారు. రైతులే సభ్యులుగా ఉండి రైతుల నాయకత్వంలో రైతాంగ దేశ సమస్యల పరిష్కారం కొరకు పరితపించే పని చేస్తున్న సంస్థ అన్నారు. దేశ వ్యాప్తంగా సుమారు లక్ష గ్రామాలు ఒక కోటి సభ్యత్వాలు అవుతున్న సందర్భంగా మన తెలంగాణ రాష్ట్రంలో కూడా సద్వినియోగం చేసుకుని గ్రామ, మండల కమిటీలతో పాటు జిల్లా కమిటీలు ఏర్పాటు చేసుకుని రాష్ట్ర కమిటి ఏర్పాటుకై వచ్చేనెల 5వ తేదీన మహాసభలు స్వయం ప్రేరితమై అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం వరంగల్‌లో ప్రకటించిన రైతు డిక్లరేషన్ వెంటనే అమలు పరచాలన్నారు. సంఘటితం అవుదాం సమస్యలు పరిష్కరించుకుందామన్నారు. పార్టీలు వేరైనా రైతులంతా ఒకటే అన్నారు. కార్యక్రమంలో బికెఎస్ జిల్లా, మండలాల నాయకులు పాల్గొన్నారు.